# వ్యాస కౌముది



## సాహిత్య నమూనాలు

వెల్చేరు చంద్రశేఖర్

సెక్స్-తాత్వికత: చెలం జీవితం లో భగవద్ గీత రాయడం విశేషమే! క్షేత్రమంటే దేహం క్షేత్రాల అన్నింటిని తెలుసుకునే క్షేత్రజ్ఞుడే స్పృహ, తెలివి, చిత్..! మనిషి ప్రక్రుతి గుణాలకి వస్యుడై చరిస్తున్నాడు. ఆ ప్రకృతి గుణాల అధికారం నుండి తప్పించుకునే ఉపాయం ఒక్క జ్ఞాన నేత్రాలకే తెలుస్తుంది. అసలు సత్యం మనసాతీతం .

రూపాల వేనుక నేను , రూపంలోనేను , అసలు రూపమూ నేనే.

అనుభవించేది నేను, అనుభవం నేను, అనుభవాన్ని కల్పించే ఆధారము నేనే !

యెదీ లేదని కానీ భ్రమ అని కానీ, చెప్పకుండా ...యెదీ లేదని అంతా భ్రమ అని స్వతహాగా స్పురింప చేస్తున్నాడు.

అంటూ భగవద్ గీత మీద అద్భుత మైన వాఖ్య చేసాడు



Gudipati Venkatachelam,
B. A. L. T.
ANANTAPUR

# చలం - సెక్స్-తాత్వికత

చలం మీద అనేకమంది, విమర్శ, విశ్లేషణ, దూషణ చేశారు. అవి ఎవరి సంస్కారం బట్టి వారు నిర్వహించారు. ఈ దూషణ భూషణ తిరస్కారాలకి అతీతుడై, చలం తన అస్తిత్వం నిలుపుకున్నాడు అనిపిస్తుంది

నేను కొందరి విశ్లేషణని పరిగణించి అందులో కొన్ని నా చత్రం అంటే పరిధిలో విశ్లేషించి ఏ తాత్విక చింతనని దర్శించాయో అనే అభిప్రాయం వెలిబుచ్చాను .

వడ్డించిన మార్క్సిస్టు విస్తరి కాదు చలం ఆలోచనా జీవితం. ఏ ఇజాన్నో సిద్ధాంతాన్నో నమ్ముకుని బుర్రని switch off చెయ్యలేదు. ఆలోచనా లోకంలో

చలం ఎటువంటి మహత్తరమైన శక్తో విస్మరించి చలం పలాయనవాదనీ, సామాజిక చైతన్యం లేని వాడనీ, అతనికి ఆర్ధిక శాస్త్రం తెలీదనీ కుంటి ఆరోపణలు చెయ్యటం ఎలా వుందంటే టోర్నాడోకి ట్రాఫిక్ రూల్స్ తెలీవని మొత్తుకున్నట్లు వుంది.

స్వత సిద్ధమైన ఆలోచన వున్న వారెవరైనా అంతో ఇంతో చలం మార్గాన్నే అనుసరిస్తారు .... విమర్శకుడు చెప్పినట్టు, చలం టొర్నాడో లాంటి వాడు మరి, ఈ వ్యక్తిత్వాలు కలిగి వున్న కొందరు మంచి రచయితలు, విశ్లేషకులు మార్క్సిస్టు విస్తరి దాటి వున్న రుచులని ఆస్వాదించ లేకపోయారు. అది వారి లోపమే.

ఇది పురాణం వారి చలం వెలుగు పుస్తకం కీ వడ్డెర చండీదాస్ రాసిన ఉపోద్ఘాతం .

శరీరంలోని కుళ్ళు, మనసులోని కుళ్ళు, మనలోని (సమాజంలోని) కుళ్ళు—వుందని కూడా అనకండా; ఆ కుళ్ళును మన బలహీనతలకు అనుకూలంగా వాడుకుంటూ కుళ్ళుకుళ్ళుగా బతకాల్సిన సామాజిక వ్యవస్థలో; మనిషి ఆంతర్యాన్ని బట్టబయలు చెయ్యటం, మహాపరాధం. (అప్పట్లో మరీనూ.) చలం; అలాంటి అపరాధాలు, ఒకటి కాదు యెన్నో చేశాడు.

ఒక పురుషుణ్ని కొందరు స్త్రీలు యిష్టపడినప్పుడు ఆ స్త్రీల కీచులాటనీ గమనించవచ్చు. అలాంటి స్వేచ్ఛా ప్రణయం సాధ్యపడాలంటే మానవ పరిమితులను అధిగమించి అతీతమానుష స్థితికి చేరుకోవాలి.

శ్రీ విద్యని ఉపాసించే వారు

పరస్త్రీని పరమేశ్వరిగా చూడాలి. చూడకపోతే ఆపద జరుగుతుందని ఈశ్వరుడు రాయమన్నారు. ఈ మాటలు చలం చేత రాయిస్తున్నారు. ఇంక లోకవ్యవహారం. ఈ సంగతి పుస్తకాలలో రాశాను. మళ్ళీ జ్ఞాపకం చేస్తున్నాను. స్త్రీ ఆనంద రూపమే కాని వ్యసనమైనప్పుడు అది మనిషి స్వభావాన్ని మాలిన్యం చేస్తుంది. నన్ను చేసింది. వుత్త వెధవని చేసింది. నిర్మలమైన ఆనందం కాక- ఇంక యే మిచ్చినా- ఆ సందర్భంలో ఆ యత్నంలో మాలిన్యమున్నదన్నమాట". అనీ చలం అంటాడు (చలం ఉత్తరాలు లో )

పోజు పెట్టే మార్గదర్శక రచయితల కాలం, యిది. యిలాంటి కాలంలో— [ఆత్మ వంచనా లోహచర్మపు సాహిత్యకులు కాని వాళ్ళకు] చలం జీవితం గురించిన పుస్తకం; వో మందలింపు, వో కనువిప్పు.

1980లో వడ్డెరచండి దాస్ కామెంట్ కళాకారులు కళావంతులు గా జీవిస్తున్నారు.

అంతరంగలో నిరంతరం దహిస్తున్న తపన వెలితి; స్త్రీ, ఆ వెలితిని పూరించుతుందనీ, ఆ తపనని తీర్చుతుందనీ ఆశించాడు. "నా ప్రేమాదర్శం నన్ను కాలుస్తోంది. యెవరో స్త్రీయే నాకు స్వర్గం ద్వారం తెరుస్తుందని నమ్మకం మాత్రం నాలోంచి పోలేదు. కానీ యే స్త్రీ నాకు తృప్తినివ్వలేదు. ఏది అనుభవించినా బయటినించేగాని, surface నించేగాని నన్ను లోపల ఏదీ కదల్చలేదు" అని రాసుకున్నాడు, చలం.

చలం సాహిత్యం ఉద్దీపనా? వుద్రేకమా? ఏది ?
fanatical dupe గా కనబడుతున్నానా అన్న సందేహం? చలంకి వుండి పోయింది .

"ఈ సన్యాసాశ్రమ దీక్ష చలం మీద రుద్దినట్లు కనిపిస్తోంది. ఇందులో మళ్ళీ యీయనకు ప్రత్యేకమైన మినహాయింపులు కొన్ని వేషధారణ ఆహారం విషయంలో యిచ్చారు. భగవాన్ వుంగరం గుర్తుచేసి యిమ్మని అడగట మేమిటి?

దేశం అప్పుడు పరిపక్వమయి రెడీగాలేదు. వీరేశలింగం పంతులు గారు, రఘుపతి వెంకటరత్నంనాయుడుగారు మొదలైన సంస్కర్తలు ప్రారంభించిన ఉద్యమానికి క్లైమాక్స్, ఏంటీక్లైమాక్స్ చలంగారే. చలం విజృంభించి ఆంధ్రదేశంలో కథలు వ్రాసి జనం మొహం మీద విసిరేస్తున్న కాలంలోనే శరత్‌చంద్ర ఛటర్జీ బెంగాలీలో పుంఖాను పుంఖంగా కన్సర్వేటివ్ దృక్పథంలో నవలలు రాస్తున్నాడు.

చలం మీద ఎవరైనా ఏదైనా రుద్ధగలరా? ప్రత్యేకమైన మినహాయింపులు చెప్పకనే చెబుతున్నాయి, ఆయన స్వేచ్ఛని ఎవరూ హరించ లేదని.

బెటర్ దాన్ శరత్ (అని పురాణం కామెంట్ )

కాదని నా ఉద్దేశం....శరత్ కధలు, సాహిత్యంలో మంచి విశ్లేషణ వుంటుంది. చాలా పాత్రలు కొన్ని కట్టుబాట్లకు లోబడి ఉంటూనే తిరుగు బాటు మనస్తత్వాన్ని ప్రదర్శిస్తాయి, చలం సాహిత్యం సెన్సేషన్, సెన్సేషన్ కాదు కావలసింది. అవగాహన ఎందుకు ఇలా? అనే ప్రశ్న. విడమర్చి చెప్పగల లోతైన విశ్లేషణ. అది చలం అంతర్మధనం లో జరిగినంతగా బహిర్ముఖం గా జరగ లేదు .

కాని, అట్లా సంఘాన్ని ద్వేషిస్తూ దానితో సెన్సాఫ్ బిలాంగింగ్‌నెస్ లేకుండా దాన్ని మార్చడం, మార్చడానికి ప్రయత్నించడం సాధ్యంకాదు. చలంగారికి

"ఇవేమి పట్టలేదు ఆయన తన ఇష్టాన్ని బలవంతంగా ప్రేరణ దిశగా మలచి ఎక్కువ ఆశ పడి విముక్తి దిశగా తీసుకెళ్లి అదంతా సంఘంలో హిపోక్రసి గా చూపించాడు"

ఆయన నేచర్‌లో పైకి కనపడే విశృంఖలత్వాన్ని ప్రేమించాడు. కాని నేచర్‌లోనిలాస్‌ని, బ్యాలెన్స్‌ని ఆయన అప్పట్లో గుర్తించినట్టు కనపడదు. నేపథ్యం ఎటువంటిదైనా చలం నిర్వహించినది "వన్ మాన్ షో" ఆయన ఒక రెస్ట్‌లెస్‌మాన్. అన్నిటిని తరచి ప్రశ్నించే ఒక శక్తి ఆయన.

ఆయన గోల అంతా ఆయన లోంచి పుట్టిందే.అయితే దానికిగల కారణాలు బయట సంఘంలో వుండవచ్చు.

అంటే విశ్వామిత్రుడిలాగా అనిపిస్తుంది. నేచర్లోని లాస్ ని పట్టించుకోలేదు అని వడ్డెర చండీదాస్ విమర్శ, టార్నేడోకి నియమాలేమిటి అంటూ రాయడం., పరస్పర విరుద్ధంగా వున్నాయి.

**కెవి రామణ రెడ్డి గారి ఉవాచ**

**నువ్వు లేక ముందు.. ఈ లోకం నీకు పట్టిందా**
**నువ్వు నిష్క్రమించిం తర్వాత.. నివ్వెవరివో ఏమైనావో లోకానికి పట్టిందా?**

రాజమండ్రిలో వీరేశలింగం సంఘ సంస్కరణోద్యమంలోనూ చిల్లులూ కన్నాలూ కనిపించి, అమానుషమైన సంస్కరణాభినివేశం అసలు మనిషినీ, వాడి దాని మనస్సునీ, మరి అందులోని 'సహజ' వాంఛల్నీ నిరాదరిస్తున్నదని గ్రహించడంతో, దాన్నీ ఈసడించుకున్నాడు. మిగిలింది 'నేను'. అయితే ఈ అహంత ఎన్నటికీ నియంత కాలేదనీ, ఇలాంటి ఎన్నో యితర అహంతల సమీకరణంతోనూ అంతస్సంబంధాలతోనూ ముడిబడి, 'మోహం' 'శృంగారం' 'ఆనందం' వగైరా పేర్లతోనూ మానవీయ ప్రమేయాలను పూర్తిగా తోసివేయలేదనీ క్రమక్రమంగా అనుభవం నేర్పింది నేరుస్తూ వచ్చి, ప్రయోగాలుచేస్తూ వైఫల్య సాఫల్యాలతో ఎట్టకేలకు వ్యష్టికి, అందులోనూ పురుషునికీ ప్రాముఖ్యాన్నిచ్చి, అహంత నుంచీ అనుభవం నుంచీ జగత్తు నుంచీ తప్పుకునేందుకు యోగాన్నో తంత్రాన్నో భక్తినో మరొకదాన్నో శరణుజొచ్చాడు.

రమణాశ్రమ0 భక్తా? కాదని నా ఉద్దేశ్యం, వో విచిత్రమైన వంటరితనం, అన్నింటిని వదిలించుకున్న వో సుఖం, అని అనుకుంటున్నాను. శరణు చొచ్చాడు. అందం తప్పు అది పలాయన తత్వాన్ని, పిరికి తనాన్ని ధ్వనిస్తుంది. చలం పిరికివాడు కాదు పలాయనవాడి అసలేకాదు KVR మార్క్సిష్టు వడ్డించిన విస్తరి దాటి ఆలోచించలేక తన మార్క్సిష్టు బానిస ధోరణిని చలానికి అంటగట్టాడు.

అతి జటిలమైన చలం వ్యక్తిత్వం నుంచి ఏ పోగుకాపోగుతీసి చూపుతూ 'యిదే చలం', కాదు, 'అదే చలం' అనడం అసంగతం. ఒక్క విషయం మాత్రం స్పష్టం: పూర్వ నిర్ధారిత (Pre-conceived) భావాలతో (Notions) తాను బయలుదేరనూ లేదు, తనివి చెందనూ లేదు. ఎదుగుతూ మారుతూ, నిలిచినచోట నిలవక, చెప్పిందాన్నీ చెప్పివున్నట్టుగానే వల్లించక అచలంగాక, నిశ్చలంకూడాగాక. నిరంతర చలనశీలంతో ముందుకి సాగాడు గుడిపాటి వెంకటచలం. అయితే, అంతిమంగా మాత్రం, దాదాపుగా తానెక్కడ బయలుదేరాడో అక్కడికే తిరిగి, తిరిగి, చేరుకున్నాడనవచ్చు. ఈ తిరుగుళ్ళు గానే, అవి విస్తరించి బలపడేందుకు మానవ జాతిలో సగానికి సగంగావున్న స్త్రీ 'జాతి' విముక్తి భౌతిక అవసరం. శ్రమ-సేన పెంపుదల జరగాలంటే, గృహ నిర్బంధం నుంచీ కుటుంబ బంధనాల నుంచీ పురుష 'జాతి' ఆధిపత్యం నుంచీ స్త్రీకి స్వేచ్ఛ కావాలి.

**స్త్రీ విముక్తి బౌతిక అవసరం మాత్రమేనా? గృహం నిర్బంధమా? అందరు పురుషులూ ఆధిపత్యాన్నే చలాయిస్తున్నారా? ఈ వ్యక్తిత్వ విశ్లేషణ వదిలి, మార్క్సిష్టు ధోరణి తో విశ్లేషణే గాని స్త్రీ కి తన సొంత వ్యక్తిత్వం పెంచుకు ఆలోచన పెంచుకునే దిశగా వీరి సపోర్ట్ కొనసాగలేదు అందుకే వీరిని చలం విసుక్కుని కొత్త చిగుళ్లు కధ రాసాడు**

ఆదిలో మానవ సమాజం. ఇతిహాసిక పురాణ గాధల్లోలాగా, వరసావావిలేని మైధునం (ప్రోమిస్క్యుటీ)తో కూడివుండేదో లేదో విర్ధారణగా చెప్పలేంగాని, అది క్రమేపీ పశుపక్ష్యాదుల్లోలాగా తాత్కాలిక వైవాహిక రూపాలెన్నో ధరించీ ధరించీ, చివరికి నాలుగైదు వేలేళ్ల క్రితం యావత్కాలిక వైవాహిక రూపమైన 'మొనోగమీ'గా పరిణమించింది. ఇది తత్కాలానికి స్త్రీకే లాభించి, తాను పలువురి కాళ్ళ దెబ్బలకు అలక్ష్యంగా తిరిగే రబ్బరు కాలి బంతి స్థాయినుంచి తప్పించి, స్థిరతనీ భద్రతనీ సమకూర్చిందం

**మరి ఆ స్థిరత నిలబెట్టుకోవద్దా? మళ్లీ ఆదిమానవ ప్రపంచలోకేనా ?**

మోగాని, అది బానిసకున్న భద్రతే. నిజానికి, ఇంగ్లీషు మాట 'ఫేమిలీ'కి గల లేటిన్ భాషా మూలంలో, కుటుంబమంటేనే ఆలుబిడ్డలూ బానిసీళ్ళూ పశువులూ అని అర్థం. 'వీటి' స్వేచ్ఛేకాదు. ప్రాణంసైతం యజమాని అధీనం. అలా మొదలైన ఆక్రమ

భారత దేశములో ఆలుబిడ్డలు బానిసలా? మరి మనకున్న ప్రాచీన కధలు గాధలు ఏమి చెప్పాయి? ఇక్కడే మన సంస్కృతీ మన సమాజ పద్ధతి పరిగణనలోకి వస్తాయి. ఫేమిలీ అంటే బానిసలూ పశువులు అని అర్ధం వుందేమోగాని, కుటుంబం అంటే ఆ అర్ధం మాత్రం లేదు, అందుకే మనం వసుధైక కుటుంబం అన్నాము, ఈ భూమి అంతా బానిసలే జంతువులే అని అర్ధమా? విమర్శలో మనకి కావలసినది మాత్రమె తీసుకుని, అది కొలోనియల్ ప్రభావం తో, ఎంతవరకు సబబు? కాదని అనిపిస్తుంది, అయన చేసిన విశ్లేషణ రోమన్ సమాజంలో సరిపోతుందేమో కానీ హిందూ సమాజంలో ...రెండింటి పోలిక సరైనదేనా ? అనే ప్రశ్న, కాదు అనే అభిప్రాయం కలుగుతున్నాయి. అంతేకాదు

కాలానికే పుట్టింది 'భావ' కవిత్వం: 'ఏను స్వేచ్ఛా కుమారుడ !' నంటూ, క్రూరకౌటిల్య కల్పిత కఠిన దాస్య శృంఖలలు తెగదెంచుతానంటూ— యిలా. చలం సాహిత్యం కూడా

చలం సాహిత్యం ఏ క్రూర కౌటిల్య కల్పిత కఠినదాస్య సృంఖలాలు తెంచుకుందో,లేదో తెలీదు గాని, చలం క్రూర కౌటిల్య కల్పిత కఠినదాస్య సృంఖలాలు తెంచుకున్నాడు. ఇక్కడ ఆయన్ని అర్ధం చేసుకోడంలో అందరు వెలవెల బోయారు అనిపిస్తోంది. చలం మాత్రం అనుభవించేది నేను, అనుభవం నేను, అనుభవాన్ని కల్పించే ఆధారము నేనే ! అన్న సూత్రాన్ని భగవత్ గీతలో పట్టుకున్నాడు. చలం పై కొలోనియల్ సాహిత్య, సామాజిక ప్రమాణాల ప్రభావం వున్నా దానినుండి బయట పడ్డాడు. అందుకే అరుణాచల ప్రయాణం ఏమో ?

చలం తత్వానికి 'స్వ' కీలకం. స్వార్థం తప్పేమిటంటాడు ఒక చోట. అది ఆనంద మిస్తుందా లేదా ? స్వార్థం కానిదేదైనా వుందా ? 'పై పటన పొరతీసిచూస్తే. అంతా నేనే నేను తప్ప ప్రపంచంలేదు నేను అనే వాట్లోంచి తప్పించుకోలేను ... అంతా నేనే. ఈ ప్రపంచమే నేను ఈశ్వరుడే నేను. సృష్టికి మూలసూత్రమే నేను. నా మంచి నా ఆనందం మంచి నేను తప్పించుకోలేను. తప్పించుకుంటున్నాననుకోవడం మూర్ఖం.... నేను కానిదంతా మాయ ప్రపంచం లేనేలేదు. నేనే ఉన్నాను.' ('ఏది స్వార్థం కాదు ?', 'ఆనందం', పు. 105). వ్యావహారికార్థంలో యేమోగాని, తాత్వికార్థంలో, ఇది స్వార్థపరాయణత్వం, అమానుషత్వం కానక్కర్లేదు. 'ఒక సూర్యుండు సమస్త జీవులకు దానొక్కొక్కండై తోచు పోలిక' అంటారే. అలా ప్రపంచమనేది ఏ మనిషికామనిషిదిగానే కనిపించడం సహజమేగాని, ఉన్నది అలాక్కాదే ? మనిషి ఎవడికి వాడుగాలేడే ? అలా ఉండలేడే ? సమిష్టిలో భాగంగా తప్ప తనీగా వుండగల మనిషి దేవుడైనా కావాలి, పశువైనా కావాలి, అని అన్నది అరిస్టాటిలా ? ఎవరంటేనేం గాని, యిది నిజం. కాబట్టి 'స్వ' సౌఖ్యం వుండవచ్చు– పరసౌఖ్యానికి ఆటంకం కానంత వరకు.

స్త్రీ విమోచనం సమస్తం 'సెక్సు' మీదనే నిలిచి వుందా ? స్త్రీ జనోద్ధరణకు యిది తొలిమెట్టే కావచ్చుగాని ఇదే దాని పరమార్థమా ? సంభోగంలో తప్పు లేదు, దానికి ముసుగులూ తొడుగులూ మురికి గదులూ అక్కర్లేదు సరే. సభ్యతే అసహ్యమా? పశుకామాన్ని సమర్థించడమేనా ? మనస్సు వాంఛామయమేగాని, వల్మీకంకాదే ! భోగలాలసతనీ Voluptuousness నీ సమకూరిస్తేనే జీవితానుభవానికి సంపూర్ణత, సర్వసమగ్రత ఏర్పడినట్టా ? బట్టబయలు వ్యవహారం ఒక్కటే. 'మురుగు వాంఛల్ని తొలగిస్తే, ఇక యీ వుడుపులెందుకు, యిళ్లెందుకు, ఎదో కొన్ని గుడ్డిలో మెల్ల నియమాలెందుకు ?

ఇక్కడ చలం ఎందుకో నచ్చుతాడు నాకు, భోగ విలాసత తో కూడిన జీవితమే పరిపూర్ణతా? కాదని సమాజం చెబుతోంది . భోగ విలాసత పరిపూర్ణమైన జీవితం లో వొక భాగం మాత్రమె!

మరువను ఆహారంబును(రుచికరమైన) , మరువను సంసారసుఖము(భార్య పిల్లలు మురిపాలు) , మరువను ఇంద్రియ భోగము( భోగలాలసత), అంటూ అన్నమయ్య పరిపూర్ణ జీవితానికి వొక నిర్వచనం చెప్పాడు. భోగ విలాసాలే సమగ్రత కాదు. నియమాలు అడ్డా, నియమాలు కొన్ని మైండ్ సెట్స్ కే అడ్డా? అవి తొలగించుకున్న వాళ్ళకి అడ్డా? వాళ్ళు స్వార్థపరులా? పై పోర ఉంటుందా? అది తొలగించకపోతే అంతా నటనేనా? నా కేందుకో ముసుగు అవసరాన్ని సమాజం గుర్తించింది అనిపిస్తుంది. దానివల్లే సమాజం లో జంతుస్వభావం, క్రూరత్వం పరిష్కరింపబడ్డాయి.

'తప్పుగాని, ఒప్పుగాని, వెనకముందు చూడకు. తప్పైతే దిద్దుకోడానికి చాలా కాలముంది. వెనక ముందులు యోచించే చచ్చుబతుకుకంటె ధీరత్వంతో ముందుకు సాగి గోతిలో పడేవాడికే యెక్కువ ఆనందముంది యీ లోకంలో.' (ఆనందం పు 18)

అందరికి ఆ తెగింపు ఉంటుందా? చేసిన పని కొందరికి తప్పు కొందరికి ఒప్పు అవుతుంది.

[illegible]. అందరూ కళని అనుభవించే అర్హత పొందాలి. అది అందరి సొమ్ము. కాని, యిప్పుడేమో అది కొద్దిమందికే వుంది (248). ఎందువల్లో చలం పరిశీలిస్తే చాలు, తెలిసి వుండేది. ఆస్తీ, తీరికా, తరతరాల విద్యా సంస్కారాలూ కొందరివే అయివున్నాయి. గనక కళానందాస్వాదన కొందరి హక్కు భుక్తమే అయి కూర్చుంది.

ఇది KVRగారి ఉద్దేశ్యం అయితే తప్పు, జానపద కళలు సంగీతం సాహిత్య అన్నీవున్నాయి అవి అస్వాదించేవాళ్ళు, ఆస్తీ తీరిక విద్యా సంస్కారాలు లేనివాళ్ళే, ఈయన అనుకున్న కళలు మరి ఎవరివో జానపద కళలని చిన్న చూపు చూసేరు అంతవరకు నిజమనిపిస్తోంది!

'నేను వాంఛించే మార్పు యీ వివాహంలోవున్న అక్రమాలు అన్యాయాలు పోవాలని. ఈ దుర్మార్గాలు వొదిలించినంత మాత్రాన అసలు చచ్చేటంత దుర్బలంకాదు వివాహం. అంతే కాకుండా వివాహం వొద్దన్న వాళ్లకి బలవంతంగా కట్టకూడదనీ. వివాహం అయినంత మాత్రాన సర్వమూ నీతిగా తలచడమూ, కానంత మాత్రాన అవినీతి అనడమూ మూర్ఖమనీ నా వాదన.' (మ్యూజింగ్స్ పు 43).

వివాహవ్యవస్థ పోవాలని కాదు మ్యూచవల్ నియమ నిబంధనలు(అన్యాయాలు అక్రమాలుగా కనిపించాయా ) పాటించకుండా అది, సాధ్యమా నిభందనలు ఎక్కువగా ఆడవారిని బాధించి ఉండవచ్చు, దానికి పరిష్కారం కనుక్కోవచ్చు, విలువలు మార్చు కోవచ్చు, మార్పు సామాజికం అయుండాలి. రావలసింది మార్పు, విప్లవం కాదు. వివాహ వ్యవస్త మీద కమ్యునిస్టుల ఆలోచనే తప్పు ?

కమ్యూనిజం అంటే అర్థం Community of wives అని ఎవడో అన్నాడని, స్త్రీ సమస్యని తేలిక చెయ్యడం ఎలా తగదో, స్త్రీ పురుషుల యధేచ్ఛామైధునాన్ని అవలంబించే glass of water theory (లెనిన్) అలాగే తగదని నిజమైన విప్లవ కారుడు భావించాలి. భావించకుంటే, తప్పు తనదే.

క్రుద్ధ వృకోదరుడి గదాఘాతం శ్రీ శ్రీ కవిత్వం. విధ్వంసనమే దాని పరమార్థంకాదు— 'నవ ప్రపంచ నిర్మాణకర్తల ఉత్సాహం' నిశాంతం— 'ఉషాగమనం' (Sic). (మహా ప్రస్థానం—యోగ్యతాపత్రం). తన లోపాన్ని శ్రీ శ్రీ పూరించాడని తెలుసుకున్నాడు చలం. ఈ నిజాయితీయే అతని బలం.

ఏదేన బలమైన మార్పు తీసుకొస్తూ సమాజంలో తమ ఉనికి, భావాల్ని వ్యక్త పరిచిన రచయితలో ఆలోచనా పరులలో, చలం వొకడు!

ఆనాటి పాశ్చాత్య సంస్కృతితో తులనాత్మకత చేసో, మార్క్సిష్టు ఆలోచనా ధోరణిలో మూసలో పొయ్యడానికి విఫల ప్రయత్నం చేసేరే కాని, ఈ సమాజంలో లోపాలో , విశేషాలో, పరిణామ క్రమాన్ని అర్ధం చేసుకోడానికి ప్రయత్నించ లేదు, చాలా మంది రచయితలు, అందుకే ఆ ధోరణిలో సాహిత్యం కనుమరుగై పోయింది. ఏదో కొద్ది మంది రచయితల అంటే రావిశాస్త్రి, కారా, పతంజలి, బీనాదేవి వగైరా కళాత్మక విలువలతో సుసంపన్న మైన సాహిత్యం తప్ప. మిగతావి ఎక్కడా నిలిచినట్టులేవు.

★★★